తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, అక్టోబర్ 05, 2025 | సంపుటి-1 సంచిక-293 పేజీలు-7
The Largest Readers Local Digital Daily

## ఎంసీఎంసీ రూల్స్ పాటించాలి

### ఎనికల్లో పోటీ చేసే అభ్యర్థులపై నిఘా

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ఎంసిఎంసి సెంటర్ ప్రారంభం
- స్థానిక ఎన్నికలయ్యేవరకు ప్రజావాణి వాయిదా

4





# సమరానికి సై

## గ్రామాల్లో రాజకీయ వేడీ

- అభ్యర్థుల ఎంపికలలో జోరు
- ఆశావహుల ఆరాటం
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల హోరు..
- పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు జెడ్పీలు..
- రిజర్వేషన్లతో ఆశావాహులకు నిరాశ..

3

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. అభ్యర్థుల వేటలో రాజకీయ పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యుల్ రావడంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన నాయకులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతుండగా, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు మాత్రం రాజకీయ పార్టీల గుర్తులతో ఎన్నికలు నిర్వహిస్తారు. దీంతో బరిలోకి దిగాలని భావిస్తున్న నేతలు ఇప్పటి నుంచే టికెట్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న నాయకులు సిద్ధమవుతున్నారు. మరోవైపు గ్రామాల్లో మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించారు.

ఉమ్మడి మెదక్ బ్యూరో, (సిరి న్యూస్)




## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

- 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు
- హెల్ప్ లైన్ నంబర్: 8125352721
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

4



2

## నమ్మి ఓటేస్తే నయవంచన

### రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం పోయింది

- పాలన గాలికొదిలేసి ఢిల్లీకి చక్కర్లు
- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్
- స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎదురుతుంది
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి పాపన్నపేట కాంగ్రెస్, బీజేపీ లీడర్లు

నమ్మి ఓటేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి నయవంచన చేస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావ్ విమర్శించారు. కాంగ్రెస్ 22 నెలల పాలనలో రోడ్డు మీద పడని వర్గమే లేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామన్నారు.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)



# నమ్మి ఓటేస్తే నయవంచన

## రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం పోయింది

- పాలన గాలికొదిలేసి ఢిల్లీకి చక్కర్లు
- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్
- స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎదురుతుంది
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి పాపన్నపేట కాంగ్రెస్, బీజేపీ లీడర్లు

**మెదక్ ప్రతినిధి:అక్టోబర్ 04(సిరి న్యూస్):** నమ్మి ఓటేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి నయవంచన చేస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావ్ విమర్శించారు.కాంగ్రెస్ 22 నెలల పాలనలో రోడ్డు మీద పడని వర్గమే లేదని ఆరోపించారు. శనివారం హైదరాబాద్ లో పాపన్నపేట మండలం లోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన లీడర్లు హరీష్‌రావ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని, మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. విద్యార్థుల నుండి వృద్ధుల దాకా, నిరుద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందర్నీ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి పరిపాలన చేస్తే రేవంత్ రెడ్డి చెత్త విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టాడని ఆరోపించారు. పాలన గాలికి వదిలి ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప ఏడాదిన్నరగా చేసిన ఒక్క మంచి పని లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయన్నారు. అత్యధిక కేంద్ర ప్రభుత్వ అవార్డులు సాధించిన తెలంగాణ గ్రామపంచాయతీలు నేడు నిధులు లేక విలవిల బోతున్నాయని వాపోయారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిని అటకెక్కించారు. పారిశుద్ధ్యం పడకేసింది. విష జ్వరాలు ప్రబలుతున్నాయి. అయినా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సోది లేదని విమర్శించారు. కనీసం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే దిక్కులేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పబోతున్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి జిల్లా నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు సోములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి శ్రీనాథ్ రావు శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు వీరే!




- పోటీకి అనర్హుల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పోటీకి అనర్హులు


**మెదక్ రూరల్ అక్టోబర్ 4, (సిరి న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈసీ షెడ్యూల్ విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో ఎవరు నిలబడొచ్చు, ఎవరు నిలబడకూడదనే దానిపై ఈసీ కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రకారం, ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియను నవంబర్ నెలలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోడ్ అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ల పరిశీలన నాటికి అభ్యర్థికి కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలి. అంతేకాకుండా, వారు పోటీ చేస్తున్న వార్డు లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరుగా నమోదై ఉండటం తప్పనిసరి. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.

### వీరంతా పోటీకి అనర్హులు:

పలువురిని పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం జాబితా విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది పోటీ చేయడానికి వీల్లేదు. వీరితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు కూడా అనర్హులని స్పష్టం చేసింది. పార్లమెంటు లేదా అసెంబ్లీ చట్టాల ద్వారా ఏర్పడిన సంస్థల్లో పదవులు అనుభవిస్తున్న వారు కూడా ఎన్నికల బరిలో నిలబడరాదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.






# సమరానికి సై

## గ్రామాల్లో రాజకీయ వేడీ


- అభ్యర్థుల ఎంపికలలో జోరు
- ఆశావహుల ఆరాటం
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల హోరు..
- పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు జెడ్పీలు..
- రిజర్వేషన్లతో ఆశావాహులకు నిరాశ..

**ఉమ్మడి మెదక్ బ్యూరో, అక్టోబర్ 4 (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని రాజకీయపార్టీలు పావులు కదుపుతూ తమ యంత్రాంగాన్ని గ్రామాల్లో మోహరిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైన సత్తా చాటేందుకు ముందుకెళ్తున్నాయి. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికల కార్యాచరణను ప్రారంభించాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ..ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రయత్నాల్లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే జిల్లాలో మరింత పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ సైతం ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ముందుకెళుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్లు జెడ్పీ పీఠాలను ఎలాగైనా దక్కించుకోవాలని పావులు కదుపుతున్నారు.

### –ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు జెడ్పీలు..

ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో 3 జెడ్పీలు ఉన్నాయి. 72 జెడ్పీటీసీలు, 72 ఎంపీపీలు, 691 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో 26 మండలాలు ఉండగా, 26 జెడ్పీటీసీలు, 230 ఎంపీటీసీలు, మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉండగా, 21 జెడ్పీటీసీలు, 190 ఎంపీటీసీలు, సంగారెడ్డి జిల్లాలో 25 మండలాలు ఉండగా 25 జెడ్పీటీసీలు, 261 ఎంపీటీసీలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో 72 మండలాలు ఉండగా 1613 గ్రామ పంచాయతీల పరిధిలో 14098 వార్డులు ఉన్నాయి.

ఉమ్మడి జిల్లాలో మూడు జెడ్పీలు, 72 జెడ్పీటీసీ, 72 ఎంపీపీలు ఉన్నాయి. అయితే సంగారెడ్డి జెడ్పీ జెడ్పీ చైర్మెన్ ఎస్సీ, మెదక్ జెడ్పీ చైర్మెన్ ఓసీ, సిద్దిపేట జెడ్పీ చైర్మెన్ బీసీలకు కేటాయించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఎన్నికల ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. వెలువరించిన నోటిఫికేషన్ ప్రకారం జెడ్పీటీసీ, ఎంపీటీలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. కాగా పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికలను నిర్వహించేందుకు అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. అయితే అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అదేవిధంగా మూడు విడతల్లో పంచాయతీ (సర్పంచ్ల) ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. ఏ రోజు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయో అదే రోజు సర్పంచ్ ఫలితాలను విడుదల చేస్తారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రిసైండింగ్, అసిస్టెంట్ ప్రిసైండింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా స్థానిక సంస్థల ప్రిసైడింగ్ అధికారులకు ఈనెల 29, 30 తేదీల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.




### –జిల్లాల వారిగా ఓటర్ల వివరాలు..

ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు సంబంధించి జిల్లా, మండలాలు, గ్రామాల వారిగా ఓటరు లీస్టులను విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో 25 మండలాలు ఉండగా 613 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా 5370 వార్డులను విభజించారు. అందులో మొత్తం 7,44,157 మంది ఓటర్లు ఉండగా పురుషులు 3,68,258, మహిళలు, 3,75,855 మంది, ఇతరులు 44 మంది ఓటర్లు ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో 26 మండలాల్లో 508 గ్రామ పంచాయతీలలో 4508 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 6,55,958, పురుషులు 3,21,766, మహిళలు 3,34,186 మంది, ఇతరులు 6 మంది ఉన్నారు. మెదక్ జిల్లా పరిధిలో 21 మంది మండలాలు ఉండగా 492 గ్రామ పంచాయతీలలో 4220 వార్డులు ఉండగా మొత్తం 5,23,327 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 2,51,532 మంది, మహిళలు 2,71,787 మంది, ఇతరులు 8 మంది ఉన్నారు.

### –రిజర్వేషన్లతో ఆశావాహులకు నిరాశ..

గ్రామాల్లో, మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులుగా పోటీ చేయాలనుకున్న వారి ఆశలు ఆడియాశలయ్యాయి. తమ మండలంలో తాను బరిలో ఉంటానని కొందరు నోటిఫికేషన్ రాక ముందే ప్రజల ముందుకు వెళ్లి వారికి కావలసిన పనులు చేసి పెట్టారు. అవేవిధంగా వివిధ పనుల కోసం తమ స్వంత డబ్బులు సైతం ఖర్చు పెట్టారు. తీరా రిజర్వేషన్లు ప్రకటించి నోటిఫికేషన్ రావడంతో వారు అనుకున్న రిజర్వేషన్ రాక నిరాశకు గురయ్యారు. తాము ఒకటి అనుకుంటే మరోలా జరిగిందంటూ మదన పడుతున్నా రు. కొందరు ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న వారికి అనుకూలంగా రిజర్వేషన్ రాకపోవడంతో వివిధ పార్టీలు దీటైన అభ్యర్థుల కోసం వెతకటం ప్రారంభించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్లు జెడ్పీ పీఠాలను దక్కించుకోవాలని పావులు కదుపుతున్నారు.

### –పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు

సర్వే ప్రాతిపదికన అభ్యర్థులను నిర్ణయిస్తామని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ నేతల సమావేశంలో వెల్లడించినట్లు సమాచారం. భారాస అభ్యర్థుల ఎంపికలో మాజీ మంత్రి హరీశ్రావు కీలకపాత్ర పోషించనున్నారని సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. భాజపా అభ్యర్థులను ఎంపీ రఘునందన్ రావు, నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్, భారాసలతో పాటు భాజపా స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో జడ్పీటీసీ స్థానాల్లో బలమైన అభ్యర్థులను పోటీలో దింపేందుకు వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి.

## స్థానిక ఎన్నికలయ్యేవరకు ప్రజావాణి వాయిదా

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి:అక్టోబర్ 04(సిరి న్యూస్)** స్థానిక ఎన్నికలయ్యేవరకు ప్రజావాణి వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండరన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా వాయిదా వేయడం జరిగిందని, కేవలం హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని సహకరించాలన్నారు.





# ఎంసీఎంసీ రూల్స్ పాటించాలి

- **ఎనికల్లో పోటీ చేసే అభ్యర్థులపై నిఘా**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
- **ఎంసిఎంసి సెంటర్ ప్రారంభం**
- **స్థానిక ఎన్నికలయ్యేవరకు ప్రజావాణి వాయిదా**

**మెదక్ ప్రతినిధి:అక్టోబర్ 04(సిరి న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారీ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు.ఐడిఓసి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని,



రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఎంసిఎంసి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందుకెళ్లాలని సూచించారు. ఎంసిఎంసి లో ప్రకటనలు,మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబరు 4 (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు 2025 జిల్లాలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ను, తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని కలెక్టర్ సూచించారు.

### *2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు*

***– హెల్ప్ లైన్ నంబర్: 8125352721***

***– జిలా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య***

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ లైన్) ఏర్పాటు చేయబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో జిల్లా ప్రజా పరిషత్ (జెడ్ పీ టీ సీ), మండల ప్రజా పరిషత్ (ఎం పీ టీ సీ), ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ మరియు ఇతర ఎన్నికల సంబంధిత విషయాలపై సమాచారం, ఫిర్యాదులు, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ద్వారా 24x7 సహాయక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రస్తుతం అమలులో ఉందని, ఉల్లంఘనకు సంబంధించిన వివరాలు పై నంబర్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఎన్నికల నిర్వహణ, ఫిర్యాదులు, సమాచారానికి సంబంధించి, సహాయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.



# సంగారెడ్డి నవరత్న ఆలయం నుండి గణేష్ గడ్డ వరకు పాదయాత్ర



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబరు 4 (సిరి న్యూస్) :** సంగారెడ్డి నుండి శబరిమల వరకు సోమవారం ప్రారంభం కానున్న మహా పాదయాత్రకు శుభారంభం లభించింది. గణేష్ గడ్డ సిద్ధి గణపతి ఆశీస్సులు పొందడానికి , శ్రీ నవర త్నాలయ దేవస్థానం నుండి సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో 20 మంది భక్తులు పాదయాత్రను ప్రారంభించారు. భక్తి, విశ్వాసం కలిసిన ఈ యాత్రలో అయ ప్పనామస్మరణతో అడుగులు ముందుకు వేస్తున్న భక్తులు శబరిమల లక్ష్యం వైపు సాగుతున్నారు. యాత్రలో పాల్గొంటున్న భక్తులు త్యాగం, నియమాచరణతో అచంచల భక్తిని ప్రదర్శిస్తూ, సమాజానికి ఆధ్యాత్మిక సందేశం అందిస్తున్నారు.ఈ సందర్భంగా గురుస్వామి సాహితీ రాము మాట్లాడుతూ, పాదయాత్ర కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, అది మనలో భక్తి, శక్తి, శాంతి నింపే ఆధ్యాత్మిక అనుభూతి. భక్తులందరూ శబరిమల యాత్ర ద్వారా అయ్యప్ప స్వామి కృపను పొందాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. స్థానిక భక్తులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో యాత్రికులకు వీడ్కోలు పలుకుతూ, విజయవంతంగా యాత్ర పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

# మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు





**అందోల్ అక్టోబర్ 4 ( సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణం నుండి కాంగ్రెస్ నాయకులతో కలిసి సంగారెడ్డి తన స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి ఒకరి కొకరు స్వీట్లు తినిపించుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, రామ క్రిష్ణ, పోచయ్య, బాలకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా యాంకర్‌కు సన్మానం



**గుమ్మడిదల రూరల్, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన చంద్రిక యుగంధర్ ప్రముఖ టీవీ ఛానల్‌లో న్యూస్ రీడర్ యాంకర్ ను మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. న్యూస్ రీడర్ గా విశిష్టమైన సేవలు అందించి హైదరాబాద్‌లోని త్యాగరాయ జ్ఞానసభలో అక్కినేని విశిష్ట ప్రతిభా పురస్కారం అవార్డు అందుకున్నారు. గుమ్మడిదల మండలానికి చెందిన చంద్రికను ఘనంగా సన్మానించిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్ శాలువా కప్పి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకొని గుమ్మడిదల పేరు మరింత ప్రతిష్ఠ పెంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నవీన్ సాగర్ మణికంఠ ఉదయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల రూరల్, అక్టోబర్ 4 (సిరి న్యూస్):** ప్రతి కార్యకర్త పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో జరిగే ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గెలుపుకు కృషి చేయాలని వారు కోరారు. ప్రస్తుతం మండలంలో జరిగే జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలకు గ్రామ గ్రామాన వచ్చిన రిజర్వేషన్లకు అనుకూలంగా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే తమ లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలం మరింత పెరగాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలుపుకు కృషి చేయాలని గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలపరచాలని వారు కోరారు.

# ఘనంగా దేవి నవరాత్రి ముగింపు ఉత్సవాలు



**రాయికోడ్, అక్టోబర్04(సిరి న్యూస్) :** రాయికోడ్ మండలంలోని ఔరంగనగర్ లో దేవి నవరాత్రి ముగింపు ఉత్సవాలు ఘనంగా సాగాయి. చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దేవి నవరాత్రుల్లో భాగంగా అమ్మవారునీ కాళికాదేవి అవతారంలో పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున, సీనియర్ నాయకులు సీ.హెచ్ అంజయ్య, శివాజీ యూత్ కమిటీ సభ్యులు యాదగిరి, నరేష్ ,సందీప్, మల్లేశం ,సంగమేశ్వర్ ,నవీన్ ,శ్రీశైలం, లక్ష్మణ్, కృష్ణ ,రవి ,ఆంజనేయులు ,నాగరజు ,గణేష్ ,శివరాజ్, నవీన్, శ్రీమంత్, అంజి, ధర్మతేజ ,ప్రదీప్, బీరప్ప, నరేష్ ,శ్రీకాంత్ ,శ్రీహరి, ప్రవీణ్, అనిల్, కాశీనాథ్, శివ, సతీష్ ,కాశినాథ్, బసవరాజ్, కాశి, శ్రీకర్, పాండు, శివ శంకర్ స్వామి, మహేష్ స్వామి , కాశీనాథ్ , రాములు ,కృష్ణ, మల్లేష్, పవన్ భాను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపూర్ లో బతుకమ్మ సంబరాలు



**సదాశివపేట. అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలం లోని పెద్దాపురం గ్రామంలో శనివారం సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పెద్దాపురం గ్రామ ప్రజలంతా కలిసి బతుకమ్మ వేడుకలను అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకును నేర్పేదని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అని తెలియజేశారు. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు బతుకమ్మలను పేర్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా జరుపుకుంటామని వారు తెలియ జేశారు. ప్రపంచంలోనే అందులో బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ గుర్తొచ్చేలా బతుకమ్మ పండుగ ప్రసిద్ధిగాంచడం చాలా సంతోషకరమన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైన పండుగ అని తెలిపారు. చివరి రోజున పెద్ద ఎత్తున సద్దులబతుకమ్మలను తయారు చేసి చెరువుల దగ్గరకు తీసుకొని వెళ్లి గౌరమ్మను పసుపుతో తయారుచేసి బతుకమ్మలో అమర్చి బతుకమ్మలను ఆడి తదుపరి, మహిళలందరిని సంతోషంగా, చల్లంగా చూడమని, పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది రమ్మని సంతోషంగా ఆ బతుకమ్మలను దుర్గమ్మ మందిరం వద్ద ఉన్న బావిలో నిమర్జనం చేస్తామని గ్రామ మహిళలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ పెద్దలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు యువకులు, యువతులు, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబరు 4 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావుని శనివారం మర్యాదపూర్వకంగా కలసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని హరీష్ రావు గారి నివాసం వద్ద నియోజకవర్గ బి ఆర్ ఎస్ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి ,మాజీ ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ గౌడ్, శంకర్ గౌడ్, ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# భగవంతుని సేవతో సత్ఫలితాలు



- హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి అక్టోబర్ 4 ( సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. పట్లోరి కొండల్ రావు కుటుంబ సభ్యులు, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ధమారంచ గ్రామానికి చెందిన చాకలి భిక్షపతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# దొంగలను దేహశుద్ధి



**చేగుంట అక్టోబర్ 4 (సిరి న్యూస్):** బైకు దొంగతనం చేసి ఎత్తుకెళ్తున్న దొంగలను పట్టుకొని దేహశుద్ధి చేసి,ఓ దొంగ చేతిలో ఉన్న పెట్రోల్ ను గుర్తించి, అదే పెట్రోల్ అతని పై చల్లి నిప్పు పెట్టారు, వివరాలకు వెళితే మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలోశనివారం సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలో ఓ బైకును ఎత్తుకెళ్లడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు, బైకును తీసుకెళ్లడం గమనించిన స్థానికులు అడ్డుకున్నారు. వారు బైకు దొంగతనం చేసినట్లు గుర్తించిన గ్రామస్తులు ఆగ్రహం తో వారిని దేహశుద్ధి చేస్తుండగా, ఓ దొంగ చేతిలో లో పెట్రోల్ బాటిల్ ని గుర్తించారు. అదే పెట్రోల్ అతనిపై చల్లి నిప్పు పెట్టారు. మంటలు చల్లార్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాయాలైన దొంగను సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అనంతరం తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు, దొంగలు జంగరాయి గ్రామానికి చెందిన యేవాన్, మహిపాల్ గా గుర్తించారు. యేవాన్ కు తీవ్ర గాయాలు కాగా అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో దొంగ మహిపాల్ పై చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదు అయినట్లు తెలిపారు ఇద్దరు దొంగలపై జరిగిన దాడికి సంబంధించిన వివరాలను తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డిలు వడియారం గ్రామానికి వెళ్లి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సమగ్రసమాచారాన్ని సేకరిస్తున్నట్లు డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.

# ప్రవాహంలో కొట్టుకుపోయిన యువకులను రక్షించిన పోలీసులు



**మెదక్ రూరల్ అక్టోబర్ 4 (సిరిన్యూస్):** నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం,హైద్రాబాద్ కూకట్ పల్లికి చెందిన 20మంది యువకులు అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు శనివారం ఏడుపాయలకు వచ్చారు. ఆలయ సమీపంలో ఉన్న చెక్ డ్యాం అవతలి వైపు విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.అనంతరం స్నానం చేసేందుకు వినయ్, సాయి అనే ఇద్దరు నదిలోకి దిగారు.ఈక్రమంలో వినయ్ అనే యువకుడు కాలు జారి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా మరో యువకుడు సాయి కాపాడేందుకు ముందుకు వెళ్లగా ఇద్దరు సైతం ప్రవాహంలో కొంత దూరం కొట్టుకుపోయి నీటి మధ్యలో ఉన్న చెట్లను పట్టుకొని ఆగారు.అక్కడ బిక్కు బిక్కు మంటూ ఉండగా తోటి స్నేహితులు,స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ,పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఉ న్నతాధికారుల కు సమాచారం అందించగా డీఎస్పీ ప్రసన్న కుమార్,రూరల్ సీఐ జార్జి,అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటేష్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు.ఫైర్, పోలీసు సిబ్బంది తాడు సాయంతో నదిలోకి దిగి ఇద్దరిని ఒడ్డుకు తీసుకువచ్చారు. సంబంధీకులకు అప్పగించారు. ఈసందర్భంగా యువకుల ప్రాణాలు కాపాడిన అగ్నిమాపక,పోలీసు సిబ్బందిని తోటి స్నేహితులు, స్థానికులు అభినందించారు. ఈసందర్భంగా మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనాలకు కోసం వచ్చే వారు నది ప్రవాహం వైపు వెళ్లొద్దని సూచించారు.పోలీసు అధికారుల సూచనలు పాటించాలన్నారు.పోలీసు, క్యూఆర్టీ టీమ్,అగ్నిమాపక సిబ్బంది,తదితరు లున్నారు.

# బెల్టు షాపులపై పోలీసుల కొరడా

- మద్యం స్వాధీనం, నలుగురిపై కేసు నమోదు



**నార్సింగి, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుల పై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. మండల పరిధి లోని శంఖాపూర్ లో 45.25 లీటర్లు, నర్సంపల్లి నుంచి 2.8 లీటర్లు, జప్తి శివునూరు నుంచి 4.77 లీటర్లు, మొత్తం మీద 57.4 లీటర్ల అక్రమ మద్యం నిలువలను జప్తు చేశామని తెలిపారు. బెల్టు షాపులకు సంబంధించి నలుగురిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేశామని అన్నారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళికి అనుగుణంగా మసులుకోవాలని, కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించడం, అక్రమ మద్యం నిలువలు ఉంచడం, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బీమరి సృజన వారించారు.

# వైన్స్ పర్మిట్ రూంలో వ్యక్తి మృతి

**మెదక్ ప్రతినిధి:అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** వైన్స్ పర్మిట్ రూం లో వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ మండలంలోని మంబోజిపల్లి లో శనివారం చోటుచేసుకుంది. మెదక్ పట్టణంలోని నర్స్ ఖేడ్ వీధికి చెందిన నీలగిరి సురేష్ (36)మంబోజి పల్లిలోని కల్లు దుకాణంలో కల్లు సేవించి అనంతరం అక్కడే ఉన్న ప్రకృతి వైన్స్ లో ని పర్మిట్ రూం లో మద్యం సేవించి అక్కడే పడి పోయాడని స్థానికులు తెలిపారు.వైన్స్ షాప్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సురేష్‌ను హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కల్తీ కల్లు తాగటంతోనే సురేష్ మృతి చెంది ఉంటాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎవరు పిర్యాదు చేయకపోవడంతో సురేష్ మృతి దేహాన్ని మెదక్ జిల్లా హాస్పిటల్ లోని మార్చురి లో ఉంచినట్లు మెదక్ రూరల్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. సురేష్ మృతిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సురేష్ ను ఎవరైనా మర్డర్ చేశారా..? కల్తీ కల్లు తాగి చనిపోయారా..? అనే చర్చ మంబోజి పల్లిలో జోరుగా సాగుతోంది. పోలీసులు ఆ కోణంలో విచారణ చేపట్టాలనే డిమాండ్ వస్తోంది.

# నేత్రపర్వంగా దుర్గామాత శోభాయాత్ర



- ఆకట్టుకున్న డోలు వాయిద్య, పోతారాజు విన్యాసాలు
- 40 వేలకు లడ్డు దక్కించుకున్న గాదే మల్లేష్ ముదిరాజ్
- సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన వాహనం
- మహిళల బతుకమ్మ ఆట, యువతుల కోలాటాలు, యువకుల, నృత్యాలు
- ఏడుపాయల మంజీరా నది తీరంలో నిమజ్జనం

**కౌడిపల్లి అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** నవరాత్రులు పూజలందుకున్న జగన్మాత దుర్గాదేవి శోభాయాత్ర నేత్రపర్వంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను శనివారం గ్రామ పెద్దలు యువకులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. రకరకాల పువ్వులతో శోభాయాత్రకు వాహనాన్ని అందంగా ముస్తాబు చేశారు. దుర్గామాత ప్రతిమను వాహనంపై ఉంచి శోభాయాత్రను గ్రామ ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. శోభాయాత్రకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కిష్టపూర్ ప్రసాద్ బృందం డోలు వాయిద్య కళాకారులు పోతురాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టు కున్నాయి. శోభాయాత్రలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహిళలు బతుకమ్మ ఆట యువతులు కోలాటం



యువకులు డీజే సౌండ్ కు ప్రత్యేక నృత్యాలు చేశారు. అనంతరం గ్రామ నడిబొడ్డున దుర్గామాత లడ్డుని వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో పలువురు పాల్గొనగా గ్రామానికి చెందిన గాదే మల్లేశం మౌనిక దంపతులు 40 వేల రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మల్లేష్ దంపతులను శాలువాతో సత్కరించి లడ్డును ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ధర్మసాగర్ కౌడిపల్లి మీదుగా ఏడుపాయల మంజీరా నది తీరంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యువతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశం

- పాల్గొన్న ఎమెల్యే, ఎస్సి, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య



**చేగుంట, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు , కార్యక్రమం అనంతరం మంచి కట్ల శ్రీనివాస్, వారికీ శాలువాతో సన్మానం చేశారు.

# శివంపేట్ లో ఘనంగా దుర్గ దేవి శోభాయాత్ర



**శివ్వంపేట, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ్వంపేట మండల కేంద్రంలోనీ రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాతను దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహం నింపారు.డీజే చిన్నారులు భరతనాట్యం అమ్మవారి వేషధారణల ప్రత్యేక బృందం సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పూలతో, నిమ్మకాయ దండలతో అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు చిన్నారుల భరతనాట్యం శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం శివ్వంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు లో అమ్మవారిని నిమజ్జనం చేశారు

ఘనంగా దుర్గామాత

# నిమజ్జన వేడుకలు



**చేగుంట, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** చేగుంట మండలం చందాయి పెట్ గ్రామం లో శివాజి యూత్ ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రి పూజా మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు అయిన శనివారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో, చిన్నారుల నృత్యాలు, కేరింతల నడుమ నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. అనంతరం అమ్మవారిని గ్రామం లో ఉన్న చెరువులో నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో శివాజి యూత్ అధ్యక్షులు, మెంబర్స్,గ్రామస్తులు నాగేష్ గుప్తా, శోభన్, యాదగిరి, బలేష్, సతయ్య, సాయిబాబా, మధు, శేఖర్, వెంకటేష్, బోనాల జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పకృతి వనం వల్ల కోతులతో ఇబ్బందులు

- కాలనీవాసుల వాసులకు తప్పని తిప్పలు
- సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రమాదేవికి వినతి



**శివంపేట్, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో దుర్గ భవాని నగర్ ప్రకృతి వనం వల్ల కోతులతో చాలా ఇబ్బందికరంగా మారింది అని ప్రకృతి వనంలో ఉన్న చెట్లపై కోతులు కూర్చుని చిన్నపిల్లలను కరవడం ద్వారా చిన్న పిల్లలు ఇబ్బందికి గురవుతున్నారన, ఇక్కడనే అంగన్వాడి కేంద్రం ఉండడంతో చిన్నపిల్లలు కోతుల వల్ల చాలా భయం భ్రాంతులకు గురవుతున్నారని అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపాలంటే భయం వేస్తుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు .ఈ సమస్యను పరిష్కరింప చేయాలని గ్రామపంచాయతీ వద్దకు వచ్చి గ్రామ కార్యదర్శి రమాదేవికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, మాజీ వార్డ్ నెంబర్ వంజరి కొండల్ కోవూరి వెంకటేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీజీపిని కలిసిన మెదక్ ఎస్పీ



**మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 4 (సిరి న్యూస్) :** నూతనంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) గా నియమితులైన శివధర్ రెడ్డి, ఐపీఎస్ ను శనివారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీకి పుష్పన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిసితులు, నేర నియంత్రణ, నేర నిరోధక చర్యలు మరియు పోలీసు విభాగం పనితీరుపై డీజీపీతో చర్చించారు.